

వైభవంగా శ్రీ కోదండ రామస్వామి వారి కళ్యాణోత్సవం

3 లో

RNI : APTEL/2023/87662

# సింధూర దర్శిని

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం అవినీతి పై సమరం

WWW.SINDHURADARSINI.COM WWW.EPAPER.SINDHURADARSINI.COM

**విలేకరులు కావలెను**

సింధూరదర్శిని జాతీయ తెలుగు దినపత్రికలో జిల్లాల వారీగా పనిచేయుటకు జిల్లా ఇన్చార్జీలు మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను. ఎలాంటి వేతనం ఇవ్వబడదు. యాడ్స్ పై ఆకర్షణీయమైన కమిషన్ ఇవ్వబడును. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కొరకు బయోడేటాతో క్రింది నంబర్‌ను సంప్రదించండి.

సెల్ నెంబర్ : 7 5 6 9 6 7 7 1 7 0

ప్రచురణ: తిరుపతి సంపుటి:3 సంచిక :224 సంపాదకులు: కలిచేటి వెంకయ్య శుక్రవారం 10 జులై 2026 పేజీలు: 8 వెల:2

Circulated At :Tirupathi, Chittoor, Kadapa, SPSR Nellore, karnool, Prakasam, Hydrabad

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం

న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ ఊతం: లక్సన్ - భారత్ ఎఫ్‌టీఏపై లక్సన్ కీలక వ్యాఖ్యలు

తమ 57 శాతం ఎగుమతులకు భారత్‌లో సుంకం ఉందని వెల్లడి

తమ వ్యాపారాలకు కొత్త అవకాశాలు వస్తాయన్న లక్సన్

మోదీ పర్యటనకు ముందే ప్రకటన - 40 ఏళ్ల తర్వాత భారత్ ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటన



**సింధూరదర్శిని:**భారత్‌తో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) న్యూజిలాండ్ వ్యాపారాలకు భారీ అవకాశాలు తీసుకురానుందని ఆ దేశ ప్రధాని క్రిస్టఫర్ లక్సన్ తెలిపారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలి రోజునే న్యూజిలాండ్ ఎగుమతుల్లో 57 శాతం వస్తువులు సుంకం లేకుండా భారత్‌లోకి ప్రవేశిస్తాయని వెల్లడించారు. ఈ మేరకు లక్సన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ "భారత్‌తో వాణిజ్య ఒప్పందం న్యూజిలాండ్ వ్యాపారాలకు కొత్త దారులు తెరుస్తుంది" అని పేర్కొన్నారు. భారత్ వేగంగా విస్తరిస్తున్న వినియోగదారుల మార్కెట్‌గా మారుతోందని తెలిపారు. ఈ ఎఫ్‌టీఏ తమ దేశ ఆర్థిక ప్రయోజనాలకు కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై రేపు, ఎల్లుండి న్యూజిలాండ్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. దాదాపు 40 ఏళ్ల తర్వాత భారత ప్రధాని న్యూజిలాండ్‌కు అధికారిక పర్యటన నిమిత్తం వెళ్లడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనతో రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య, వ్యాపార సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని మోదీ తెలిపారు. మిగతా 2లో...

# 22ఏ సంకెళ్లు తెంచిన ప్రభుత్వం



గుటుపల్లి రైతుల ఆనందం

2,074 ఎకరాలకు విముక్తి.. 897 మంది రైతాంగానికి ఊరట

బనగానపల్లెలోని 101 ఎకరాలకూ మోక్షం

తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రక్రియ పూర్తి చేయించిన సీఎం చంద్రబాబు

22ఏ జాబితా తొలగింపు ఉత్తర్వులను రైతులకు అందించిన ముఖ్యమంత్రి

**బనగానపల్లె, సింధూరదర్శిని:** నంద్యాల పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వందలాది రైతులకు ఊరట కలిగించారు. వేలాది ఎకరాలను 22-ఏ నుంచి విముక్తి కలిగించారు. అలాగే మరో 100 ఎకరాలను చుక్కల భూమి జాబితా నుంచి తప్పించారు. మూడు నెలల క్రితం తన దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించాలని గతంలోనే అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు.. రాష్ట్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను చేపట్టారు. నంద్యాల పర్యటనలో భాగంగా జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ప్రక్రియను దగ్గరుండి చేయించి.. చిక్కుల్లో ఉన్న భూములకు విముక్తి కల్పించి... రైతుల జీవితాల్లో వెలుగులు నింపారు. సీఎం చంద్రబాబు గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. ఈ పర్యటన సందర్భంగా మూడు నెలల క్రితం డోన్ పర్యటనలో తనను కలిసిన బేతంచర్ల మండలం గుటుపల్లి గ్రామ రైతులను బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయానికి పిలిపించుకున్నారు. ఈ ఏడాది మార్చి 9వ తేదీన డోన్ పర్యటన సందర్భంగా గుటుపల్లి రైతులు సీఎం చంద్రబాబును కలిసి తమకు చెందిన భూములను 22-ఏ జాబితాలో కలిపారని... వాటికి విముక్తి కల్పించాలని కోరారు. మూడు నెలల క్రితం తాను స్వీకరించిన అర్జీని పరిశీలించి పరిష్కరించమని ఆదేశించానని.. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను చేపట్టామని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన బేతంచర్ల రైతులతో ముఖ్యమంత్రి చెప్పారు. సదరు భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించే ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని ముఖ్యమంత్రి జిల్లా రిజిస్ట్రార్‌ను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ నుంచి తనకు అధికారిక తొలగింపు ఉత్తర్వులు ఇంకా అందకపోవడంతో ఆన్‌లైన్ తొలగింపు ప్రక్రియ ప్రారంభం కాలేదని జిల్లా రిజిస్ట్రార్ వివరించారు. దీంతో ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లా కలెక్టర్ తొలగింపు ఉత్తర్వులను జిల్లా రిజిస్ట్రార్‌కు అందజేశారు... వాటిని స్వీకరించిన జిల్లా రిజిస్ట్రార్ త్వరలోనే ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రికి చెప్పారు. త్వరలో కాదు ఇప్పుడే పూర్తి చేయాలని సీఎం మిగతా 2లో...

# మరో బోటు ప్రమాదం..



సముద్రంలో మంటలు అంటుకుని ఇద్దరు మత్స్యకారులకు తీవ్ర గాయాలు

కాకినాడ జిల్లా తొండంగి వద్ద సముద్రంలో ప్రమాదం

భోజనం వండేందుకు స్టవ్ ఆన్ చేయగా అంటుకున్న మంటలు

అందరినీ రక్షించిన మరో బోటులోని మత్స్యకారులు

వివరాలు 2 లో

# ధాన్యం కొనుగోలులో రికార్డు సృష్టించాం

రైతులు, రైస్ మిల్లర్లతో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సెమినార్

రెండో ఏడాది 74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్న మనోహర్

95 శాతం చెల్లింపులను 24 గంటల్లో పూర్తి చేశామన్న మంత్రి



వివరాలు 2 లో

# విశాఖలో కియాఎక్స్‌పోర్ట్ సెంటర్, శ్రీసిటీలో సునిక్ సిస్టమ్స్ యూనిట్

కొరియాలో లోకేశ్ కీలక భేటీలు - దక్షిణ కొరియా పర్యటనలో మంత్రి నారా లోకేశ్

శ్రీసిటీలో యూనిట్ ఏర్పాటు చేయాలని సునిక్ సిస్టమ్స్‌కు విజ్ఞప్తి

ఏపీలో ఈవీ హబ్, విశాఖలో ఎక్స్‌పోర్ట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కియాకు ప్రతిపాదన

కొరియా ఉపమంత్రితో భేటీ.. ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్ ఏర్పాటుకు విజ్ఞప్తి



**సింధూరదర్శిని:**ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖ మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈపర్యటనలో భాగంగా ఐదో రోజు (గురువారం) ఆయన పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ అధి కారులతో సమావేశమ య్యారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. సియోల్‌లో కియా మోటార్స్ గ్లోబల్ ఆపరే షన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టే హన్ లీ, ఇతర ఉన్నతాధికారులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు. ప్రపంచ మార్కెట్ల కోసం మిగతా 2లో...



# పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి

ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపు

మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**అమరావతి, సింధూరదర్శిని:** పేద విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ...సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంక్షేమం అందిస్తున్నాం. సంక్షేమ శాఖలపై నిన్నటి సమీక్షలో డైట్ చార్జీలు 10 శాతం పెంచుతూ సీఎం మిగతా 2లో...

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

2025 మార్చిలో భారత్‌కు వచ్చిన లక్సన్ పర్యటన తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 27న భారత్, న్యూజిలాండ్ మధ్య కీలక ఎఫ్‌టీఏపై తుది నిర్ణయం తీసుకున్నారు. దీన్ని "తరతరాలకు ఉపయోగపడే అవకాశం"గా లక్సన్ అభివర్ణించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఎదుగుతున్న వేళ ఆ ప్రయాణంలో భాగస్వామ్యం కావడానికి ఈ ఒప్పందం న్యూజిలాండ్‌కు తోడ్పడుతుందని ఆయన అన్నారు. అటు, భారత్-న్యూజిలాండ్ సంబంధాల్లో ప్రవాస భారతీయుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని మోదీ గుర్తుచేశారు. న్యూజిలాండ్‌లో వివిధ రంగాల్లో రాణిస్తున్న భారతీయులను కలవాలని తాను ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## మరో బోటు ప్రమాదం..



తొండంగి, సింధూరదర్శిని: ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా జరుగుతున్న మత్స్యకారుల బోటు ప్రమాదాలు తీరప్రాంత ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా కాకినాడ జిల్లా తొండంగి వద్ద సముద్ర తీరంలో ఓ పడవ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఎల్లయ్యపేట గ్రామానికి చెందిన ఎరుపల్లి కోటేశ్, ఎరుపల్లి ప్రసాద్ అనే ఇద్దరు మత్స్యకారులు తీవ్రంగా గాయపడ్డారు. వీరు మరికొంతమందితో కలిసి సముద్రంలో సుమారు 15 కిలోమీటర్ల దూరం వరకు చేపల వేటకు వెళ్లారు. అక్కడ భోజనం వండుకునేందుకు బోటులో గ్యాస్ స్టవ్ ఆన్ చేయగా, ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా మంటలు చెలరేగి పడవ మొత్తానికి వ్యాపించాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు మత్స్యకారులంతా సముద్రంలోకి దూకేశారు. సమీపంలోనే వేరే బోటులో ఉన్న తోటి మత్స్యకారులు దీనిని గమనించి, హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని అందరినీ రక్షించారు. తీవ్రంగా గాయపడిన కోటేశ్, ప్రసాద్‌లను వెంటనే తునిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఒక బోటు ప్రమాదాల్లో ఆరుగురు మత్స్యకారులు గల్లంతు కాగా.. మరో బోటు ప్రమాదంలో 10 మందిని సురక్షితంగా కాపాడిన సంగతి తెలిసిందే.

## ధాన్యం కొనుగోలులో రికార్డు సృష్టించాం



అమరావతి, సింధూరదర్శిని: కూటమి ప్రభుత్వంలో రెండేళ్ల ధాన్యం సేకరణ విజయవంతంగా పూర్తి కావడంతో విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతులు, రైస్ మిల్లర్లతో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మార్గదర్శకత్వంలో ధాన్యం కొనుగోలులో వినూత్న సంస్కరణలు తెచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, కూటమి ప్రభుత్వం రెండో ఏడాదిలో ఏకంగా 74 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించి రికార్డు సృష్టించిందన్నారు. రూ. 31 వేల కోట్ల విలువైన ధాన్యానికి సంబంధించి, 11.53 లక్షల మంది రైతులకు 95 శాతం చెల్లింపులను 24 గంటల్లోనే పూర్తి చేశామని తెలిపారు. ఏపీ తెచ్చిన '10 శాతం బ్రోకెన్ రైస్' విధానాన్ని కేంద్రం కూడా గుర్తించి దేశవ్యాప్తంగా అమలు చేయనుందని చెప్పారు. క్యూఆర్ కోడ్, వాట్సాప్ బుకింగ్, మాయిశ్చర్ మీటర్ల ద్వారా కొనుగోళ్లలో పారదర్శకత పెంచామని, రానున్న సీజన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా రైతులను సన్నద్ధం చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

## పేద విద్యార్థుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపు చేయాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేస్తున్నాం. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో నెట్‌జీరో విధానం అమలు చేస్తాం. బయో డైవర్శిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించనున్నాం. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింటెనెన్స్ గ్రాంట్ నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఐఐటి నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 12 కి పెంచాం. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభిస్తాం. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను మ్యాపింగ్ చేసి నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు వర్క్‌ఫోర్స్ సిద్దం చేస్తాం. హాస్టళ్లు, గురుకులాలు, విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఓ వైద్య విభాగం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ముఖ్యమంత్రి సూచన మేరకు సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు అడాప్ట్ చేసుకునేలా వారితో సంప్రదింపులు జరుపుతాం. దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు ఇంద్రధనస్సు తీసుకొచ్చారు. పీ4 ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# 22ఏ సంకెళ్లు తెంచిన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)




ఆదేశించారు. ముఖ్యమంత్రి నుంచి ఆదేశాలు రావడంతో అక్కడికక్కడే జిల్లా రిజిస్ట్రార్ సంబంధిత భూములను 22ఏ నుంచి తొలగించారు. దీంతోపాటు.. మరో అర్జీని క్లియర్ చేశారు. బనగానపల్లెకు చెందిన 101 ఎకరాలను కూడా చుక్కల భూమి జాబితా నుంచి జిల్లా రిజిస్ట్రార్ తప్పించారు. ఈ భూములకు విముక్తి కలగడంతో బేతంచర్ల మండలం గుటుపల్లి గ్రామానికి చెందిన 897 మంది రైతులకు ఊరట లభించింది. ఈ రైతులకు చెందిన 2,074 ఎకరాలు 22-ఏ నుంచి విముక్తి పొందాయి. అలాగే బనగానపల్లెకు చెందిన 23 మంది రైతుల 101 ఎకరాల చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి బయటపడ్డాయి. ఈ మేరకు సదురు భూములను 22-ఏ నుంచి విముక్తి కల్పించామన్న ఉత్తర్వులను ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు అందించారు. తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన వ్యవసాయ భూముల్ని వైసీపీ ప్రభుత్వం అన్యాయంగా 22ఏ జాబితాలో చేర్చడంతో వ్యవసాయ రుణాలు పొందలేక, రిజిస్ట్రేషన్లు చేయించుకోలేక, ఇతర భూలావాదేవీలు నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని రైతులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. తమ సమస్య ఇంత త్వరగా పరిష్కారం అవుతుందని తాము ఊహించలేదని... అది స్వయంగా ముఖ్యమంత్రి ఈ తరహాలో చొరవ చూపుతారని తాము ఊహించ లేదని రైతులు చెప్పారు. తమ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈ సందర్భంగా రైతులకు సీఎం చంద్రబాబు వివరించారు.



### దశాబ్దాల తరబడి పెండింగులో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం

బేతంచర్ల భూముల తరహాలోనే రాష్ట్రంలో మరిన్ని భూ వివాదాలకు కూటమి ప్రభుత్వం చెక్ పెడుతోంది. ఇప్పటికే తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరు జిల్లా వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుంది గ్రామాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపింది. ఇప్పుడు బేతంచర్ల మండలం గుటుపల్లి రైతులకు కూడా అదే తరహాలో ప్రభుత్వం న్యాయం చేసింది. రీ సర్వే పేరుతో భూములను గత ప్రభుత్వం 22-ఏలో చేర్చి రైతులకు తెచ్చిపెట్టిన ఇబ్బందులను ప్రజాప్రభుత్వం తొలగిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటోన్న నిర్ణయాలతో 22ఏ నుంచి లక్షలాది ఎకరాలకు విముక్తి కలిగి... వేలాదిమంది రైతుల కళ్లలో సంతోషాన్ని నింపుతోంది. 2019-24 మధ్యనున్న ప్రభుత్వం చేసిన నిర్వాకంతో భూమి తమ పేరుమీదే ఉన్నా దానిని అమ్ముకోలేక, అవసరమైన సమయంలో రుణాలు పొందలేక రైతులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఇలా ఉన్న సమస్యల్లో అత్యధిక శాతం గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఉత్పన్నమైనవే. అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి రెవెన్యూ ప్రక్షాళన మీద దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం.. దానికి అనుగుణంగా చర్యలు తీసుకుం టోంది. గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలను కొత్తవి ముద్రించి ఇవ్వడంతోపాటు... సుదీర్ఘ కాలం పెండింగులో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తోంది. అన్ని రకాల పరిశీలనలు జరిపించి నిషేధిత 22-ఏ జాబితాలో చిక్కుకున్న భూముల్ని విముక్తి చేస్తూ ప్రభుత్వం రైతులకు ప్రయోజనం కల్పిస్తోంది.



# విశాఖలో కియాఎక్స్‌పోర్ట్ సెంటర్, శ్రీసిటీలో సునిక్ సిస్టమ్స్ యూనిట్





(మొదటిపేజీ తరువాయి)

విశాఖపట్నం పోర్టు సమీపంలో ఒక సీకేడీ అసెంబ్లింగ్, ఎక్స్‌పోర్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అంతకుముందు, సెమీకండక్టర్స్, ఓఎల్ఈడీ డిస్‌ప్లే పరికరాల తయారీ సంస్థ సునిక్ సిస్టమ్ సీఈవో ఎస్.డబ్ల్యూ.చుంగ్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో డిస్‌ప్లే పరికరాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఇందుకు ముందుకొస్తే జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తన పర్యటనలో భాగంగా లోకేశ్..దక్షిణ కొరియా రాజకీయ వ్యవహారాలు, విదేశాంగశాఖ ఉపమంత్రి యుయ్-హే సిసిలియా చుంగ్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో అమలు చేస్తున్న 3ఎస్ (స్పీడ్,స్టెబిలిటీ,సర్వీస్)విధానం కొరియా పెట్టుబడిదారులకు రక్షణ కవచంలా నిలుస్తుందని వివరించారు. ఏపీ-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్, కొరియన్ కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో కోరారు.

# హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహణ నా కల: సీఎం రేవంత్ రెడ్డి

**యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, వెబ్‌సైట్ ప్రారంభం - కొత్త క్రీడా పాలసీతో క్రీడారంగానికి ప్రోత్సాహం**

**గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో క్రీడలు వెనుకబడ్డాయని వ్యాఖ్య - నవంబర్‌లో ఖేలో ఇండియా గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న తెలంగాణ**

హైదరాబాద్, సింధూరదర్శిని: హైదరాబాద్ వేదికగా ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించడమే తన వ్యక్తిగత కల అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. క్రీడా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్?లోని గచ్చిబౌలిలో 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ'తో పాటు గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో కలిసి యూనివర్సిటీ లోగో, వెబ్‌సైట్‌ను ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌ను తిరిగి ఒక ప్రధాన క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే ప్రస్థానంలో ఇదొక కీలక ముందడుగు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 1990 నుంచి 2004 మధ్య కాలంలో హైదరాబాద్ అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు వేదికగా నిలిచిందని, అయితే గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో అటువంటి మెగా ఈవెంట్లు జరగకపోవడంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.



'తెలంగాణవ్యాప్తంగా క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో నూతన క్రీడా విధానాన్ని రూపొందించామని తెలిపారు.

ఇందులో భాగంగానే వచ్చే నవంబర్‌లో 'ఖేలో ఇండియా' గేమ్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. అపారమైన జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్ పతకాల సాధనలో వెనుకబడి ఉండటంపై రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల విధానపరమైన లోపాలే ఇందుకు ప్రధాన కారణమని ఆయన విమర్శించారు.

చిన్న వయసులోనే ప్రతిభావంతులను గుర్తించి, వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఉపాధికి, ఉజ్వల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. 2036 ఒలింపిక్స్‌కు హైదరాబాద్ తరఫున బిడ్ దాఖలు చేయాలని లేదా భారత్‌కు ఆ అవకాశం దక్కితే కనీసం కొన్ని క్రీడా విభాగాలనైనా ఇక్కడ నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగానే గచ్చిబౌలి స్టేడియాల ఆధునికీకరణ, నూతన స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## శాకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### - ఆర్డీఓ అరుణకుమారి -



గూడూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా; శాకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని ఆర్డీవో అరుణ కుమారి సూచించారు.గూడూరు పట్టణంలోని చాణక్య అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని శిక్షణ పొందిన విద్యార్దులకు సర్టిఫికేట్లు అందజేశారు.ప్రక్రుతి పిరమిడ్ జ్ఞాన ఆరోగ్య కేంద్రం, గూడూరు పి.ఎస్.ఎస్.ఎం మరియు స్పిరిచువల్ టాబ్లెట్స్ రీసెర్చ్ ఫౌండేషన్ వారి అద్వర్యంలో పట్టణంలోని చాణక్య అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమ్మా ఆజీవా ప్రాజెక్ట్ రెండో వార్షికోత్సవం దిగ్విజయంగా జరిగింది.ఈ సందర్భంగా ఉచిత కంప్యూటర్ లో శిక్షణ పూర్తి చేసుకున్నవిద్యార్ధిని విద్యార్దులకు ఆర్డీవో అరుణ కుమారి చేతుల మీదుగా సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా ఆర్డీవో అరుణ కుమారి మాట్లాడుతూ..నేటి జీవన విధానాన్ని గుర్తుంచుకుని ఆ ప్రకారంగా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. శాకాహారం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ప్రతి ఒక్కరూ ధ్యానం చేయాలని ఆమె వివరించారు.ఇంకా పలువురు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు మూన్ సోషల్ సర్వీస్ ఫౌండేషన్ వ్యవస్దాపకులు శివకుమార్,ప్రాజెక్ట్ ఇన్ చార్జి దేవరాజు, కోర్సు నిర్వాహకులు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ అధికారులతో ఎస్ఐఆర్ పై సమీక్ష

### -కమిషనర్ వై ఓ. నందన్-

నెల్లూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక సి.ఆర్.పి డొంక ప్రాంతం సచివాలయం పరిధికి సంబంధించిన సూపర్వైజర్ మాలకొండయ్య, బూత్ లెవెల్ అధికారులతో గురువారం ఎస్.ఐ.ఆర్ పై సమీక్షించారు.సచివాలయం పరిధిలోని పోలింగ్ స్టేషన్ లలో ఎస్.ఐ.ఆర్ నమోదు శాతం పరిశీలించి, సంబంధిత బి.ఎల్.ఓ లతో మాట్లాడి ఓటర్ల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సమగ్ర ఓటర్ జాబితాలో స్థానం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై వారికి అవగాహన కల్పించారు.



## గుడి నిర్మాణానికి భూమి పూజ

**ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**

**ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్న ప్రముఖ ఆడిటర్ రామచంద్రరావు**

**రామచంద్ర రావును అభినందించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు( సింధూరదర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; ప్రజా శ్రేయస్సు , రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే పాశం సునీల్కుమార్ తెలియ జేశారు. బూదనం గ్రామంలో 40లక్షల రూపాయలతో నిర్మించనున్న మాతమ్మ గుడి నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. చిల్లకూరు మండలం బూదనం గ్రామంలోని అరుంధతి వాడలో 40 లక్షల రూపాయల టీటీడీ నిధులతో నిర్మించనున్న శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన నిర్మాణానికి గురువారం నియోజకవర్గ శాసనసభ్యులు డా"పాశం సునీల్ కుమార్ చేతులమీదుగా భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటివరకు గూడూరు నియోజకవర్గంలో 20 దేవాలయాల నిర్మాణాలకు 6 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేశారని,గత ప్రభుత్వం ఐదేళ్లలో దేవాలయాల నిర్మాణానికి ఒక్క రూపాయి నిధులు కూడా వెచ్చించలేదని అన్నారు.బూదనం గ్రామంలో గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఎద్దేవా చేశారు.ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్న ప్రముఖ ఆడిటర్ రామచంద్రరావును ఎమ్మెల్యే అభినందించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాల్సిన అవసరం నాయకులు పై ఉందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి చిరంజీవి, తెలుగుదేశం పార్టీ నాయకులు సూరనేని రామచంద్ర రావు, లైవ్ స్టాక్ డైరెక్టర్ ఉండాల లీలావతి, కీరవాణి ,ఏ5 హోటల్ అధినేత బద్రిగిరి, మైలాంగం శ్రీనివాసులు రెడ్డి, తాసిల్దార్ గోపీనాథ్ రెడ్డి, ఎంపీడీవో గోపి తదితరులు పాల్గొన్నారు.

## పంపలేరు బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు

**ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



గూడూరు (సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; పట్టణంలో అసంపూర్తిగా ఉన్న పంపలేరు బ్రిడ్జ్ నిర్మాణా నికి 9.26 కోట్లు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్కి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్కి , రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మా నాయకుడు చంద్రబాబు హయాంలో పంబలేరు నది పై బ్రిడ్జ నిర్మాణానికి కోరగా 18కోట్లు కేటాయించి నిధులు మంజూరు చేశారు. అప్పుడు శంఖు స్థాపన చేసి పనులు ప్రారంభించినప్పటికీ గత ప్రభుత్వం హయాంలో పూర్తిచేయలేక కాలయాపన చేసి గడిపేశారు.గత ఎలక్షన్ ప్రచారంలో మేము అధికారంలోకి రాగానే బ్రిడ్జ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చాము. ఆర్ అండ్ బి శాఖ మంత్రి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మం నియోజకవర్గం పర్యటన కొచ్చినపుడు బ్రిడ్జ్ ను సందర్శించి ప్రపోజల్స్ రెడీ చేసి పంపమని అధికారులకు తెలిపారు.పేదల సేవలో ప్రభుత్వం - పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మొన్న నియోజకవర్గంలో పర్యటన కొచ్చిన ముఖ్యమంత్రి ఈ బ్రిడ్జ్ కొరకు నిధులు మంజూరు చేస్తామని ప్రజా వేదిక లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట తప్పకుండా బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే 9.26 కోట్లు నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్కి, రాష్ట్ర విద్యాశాఖ నారా లోకేష్కి ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి నియోజక వర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## క్షేత్రస్థాయిలో వీబీజీ-రాంజీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



నెల్లూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వీబీజీ--రాంజీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) పథకంపై జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు, టెక్నికల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ, వీబీజీ--రాంజీ పథకాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, గ్రామీణ ప్రజలకు పథకం ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డైరెక్టర్ ఎం. రాజేశ్వరి పాల్గొని వీబీజీ--రాంజీ పథకంలోని ముఖ్యాంశాలు, ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మార్పులపై సిబ్బందికి వివరించారు. పథకం అమలుకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించి, సిబ్బంది అడిగిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.

కార్యక్రమంలో తొలుత డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సి.ఎస్. శ్రీనివాస్ ప్రసాద్ జిల్లాలో వీబీజీ-రాంజీ పథకం అమలు తీరును పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఇషా, సెక్షన్ ఆఫీసర్ ఆషా వహానే, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ కోదండ రామస్వామి వారి కళ్యాణోత్సవం

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా; ఇసుకపాళెం పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన శ్రీ కోదండ రామస్వామి వారి తిరునాల మహోత్సవాలు గురువారం తో ముగిశాయి. గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు తిరునాల చివరి రోజున నిర్వహించిన స్వామి వారి కళ్యాణోత్సవంలో కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ తిరునాల వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు స్వామి వారికి హనుమంతు సేవ, రెండో రోజు గరుడ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. మూడో రోజు ముగింపు వేడుకల్లో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లా డుతూ గ్రామస్తులందరూ ఎంతో ఐక్యమత్యంతో, భక్తిభావంతో తిరునాలా ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆ కోదండ రామస్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## పూడికతీత పనులు పరిశీలన

గూడూరు ( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా; చిల్లకూరు మండల పరిధిలోని తోణుకుమాల గ్రామపంచాయతీలో జరుగుతున్న కమ్యూనిటీ పాండ్ పూడికతీత పనులను గురువారం ఎం ఓ ఆర్ డి డైరెక్టర్ పరిశీలించి , అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గిరిబాబు పాల్గొన్నారు.



# క్రైం న్యూస్

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

నెల్లూరు (సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా; సీఎంఎస్ సమర్థవంతమైన పర్యవేక్షణతో హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు శాఖలో అమలు చేస్తున్న సీఎంఎస్ ద్వారా కోర్టు కేసులను నిరంతరం పర్యవేక్షిస్తూ దర్యాప్తు అధికారులు, కోర్టు సిబ్బంది మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య సమన్వయంతో విచారణలను వేగవంతం చేయడం వల్ల మరో కీలక హత్య కేసులో నిందితుడికి శిక్ష పడింది. చిన్నబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన అనంతరం విచారణ పూర్తయ్యి గురువారం 8 వ అదనపు జిల్లా ఢ సెషన్స్ న్యాయస్థానం, నెల్లూరు తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడు పఠాన్ ఇర్ఫాన్పై అభియోగాలు రుజువుకావడంతో, న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ. 1,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఒక నెల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. 2016 డిసెంబర్ 17న నెల్లూరు నగరంలోని బరాషహీద్ దర్గా సమీపంలో జరిగిన ఈ ఘటనలో, వివాహిత మహిళపై నిందితుడు కిరోసిన్ పోసి నిప్పంటించగా, తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. ఘటనపై చిన్నబజార్ పోలీసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టడంతో నిందితుడికి శిక్ష పడేలా చేయగలిగారు. జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల మాట్లాడుతూ, మహిళలపై నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన కోర్టు పర్యవేక్షణ ద్వారా ప్రతి కేసులో బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. బ్రహ్మయ్య, దర్యాప్తు అధికారి సీఐ షేక్ అబ్దుల్ కరీమ్, సీఎంఎస్ అధికారి ఎస్ఐ కె. సుమన్, 8వ అదనపు జిల్లా కోర్టు లియాజన్ అధికారి హెచ్‌సీ పి. సుధాకర్, చిన్నబజార్ పోలీస్ స్టేషన్ కోర్టు ఏఎస్ఐ ఎస్‌కే. రియాజ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## అతివేగంగా లారీ ఢీకొనడంతో మహిళ మృతి



గూడూరు (సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా; గూడూరు రూరల్ పరిధిలో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న ఒక మహిళను అతివేగంగా , లారీ ఢీ కొనడంతో ఆ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల వివరాల మేరకు గూడూరు పంపలేరు బ్రిడ్జి జాతీయ రహదారి సమీపంలో ఉన్న మెడికల్ కాలేజీలో ట్యూటర్‌గా విదులు నిర్వహిస్తున్న రెండవ పట్టణ గాంధీనగర్ నివాసి అయినటువంటి దాసరి గ్రేసి ఇవాజింలినా అనే మహిళ గురువారం కాలేజి నందు విదులు ముగించుకుని ఇంటికి వెళ్ళేందు జాతీయ రసదారిని దాటి మినీ బైపాస్ రోడ్డులో ఆటో కోసం వేచి చూస్తుండగా ,చిత్తూరు నుండి నెల్లటూరు లెమన్ మార్కెట్‌కు వెళ్ళేందుకు వస్తున్న లారీ అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి గుద్దడంతో ఆమె ప్రమాదస్థలంలోనే తల పగిలి మృతి చెందింది. రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్

గూడూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; పరారీలో ఉన్న నిందితుడిని అరెస్టు చేసినట్లు సైదాపురం ఎస్ఐ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు తేదీ 12.04.2026 రాత్రి సుమారు 08.30 గంటల సమయంలో, సైదాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊటుకూరు గ్రామ సమీపంలో ఉన్న వెంకటాద్రి నిమ్మతోట వద్ద కాపలాగా ఉంటున్న చిల్లకూరు సురేష్ తన భార్య బండి పోలమ్మ పై అనుమానంతో కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరచి సంఘటనా స్థలం నుండి పరారైనాడు. ఈ ఘటనకు సంబంధించి సైదాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టడమైనది అని చిల్లకూరు సురేష్, తండ్రి ఆది, నివాసం విందూరు గ్రామం, గూడూరు మండలం అను నిందితుడిని గురువారం సాయంత్రం జి.ఎస్. రాయల్ సెంటర్ వద్ద పోలీసులు గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. నిందితుడిని చట్టపరమైన విధి విధానాల ప్రకారం న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నాము అని తెలిపారు.

# చిరువ్యాపారులకు 'వీపీఆర్' ఆర్థిక చేయూత

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




నెల్లూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; స్వశక్తితో జీవనం సాగించే ఒంటరి మహిళలు, వృద్ధ చిరువ్యాపారుల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా వీపీఆర్ ఫౌండేషన్ ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 41మంది లబ్ధిదారులకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడి చిరువ్యాపారాలు చేసుకుంటున్న ఒంటరి మహిళలు, వృద్ధులు ఉపాధి కోసం అద్దెకు తోపుడు బండ్లు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. వచ్చే స్వల్ప ఆదాయంలో కొంత భాగాన్ని బండి అద్దెకు చెల్లించాల్సి రావడం వల్ల వారి జీవనం మరింత భారంగా మారుతోందని పేర్కొన్నారు. సొంతంగా బండ్లు కొనుగోలు చేసే ఆర్థిక స్తోమత లేని వారికి సొంత తోపుడు బండ్లు అందిస్తే వారి ఉపాధికి తోడ్పాటు అందుతుందనే ఆలోచనతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఇప్పటికే తొలి విడతలో కోవూరు నియోజక వర్గంలోని ఐదు మండలాలకు చెందిన 51 మంది లబ్ధిదారులకు తోపుడు బండ్లు పంపిణీ చేశామని, రెండో విడతలో మరో 41 మందికి అందజేస్తున్నామని ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ప్రతి తోపుడు బండి తయారీకి సుమారు రెండు నెలల సమయం పడుతుందని, బండి కావాలని విజ్ఞప్తి చేసిన వారి ఆర్థిక పరిస్థితులను పరిశీలించిన తర్వాత నిజంగా అవసరమైన వారిని ఎంపిక చేసి వీపీఆర్ ఫౌండేషన్ తరఫున అందజేస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులంతా ఈ తోపుడు బండ్లను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, వారి కుటుంబాలు సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

# ఇందుకూరుపేట పోలీస్‌స్టేషన్ జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ




నెల్లూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల గురువారం నెల్లూరు రూరల్ సబ్‌డివిజన్ పరిధిలోని ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డుల నిర్వహణ, ఎఫ్ఐఆర్ ఇండెక్స్, కేసు డైరీలు, ప్రాపర్టీ ఆఫన్స్ లు, ఆస్తి తగాదాలు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల పర్యవేక్షణ, సీజ్ చేసిన వాహనాల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధి వివరించే విలేజ్ మ్యాప్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించి, మైపాడు బీచ్ సేఫ్టీతో ఆకతాయలు కట్టడి, ట్రాఫిక్ రెగ్యులేషన్ ప్రణాళికలు మరియు గ్రామాల వారీగా నేరాల ధోరణి, సున్నిత ప్రాంతాలు, ప్రధాన రహదారులు, కీలక కూడళ్లు, బీట్ పరిధులు, పోలీసు స్పందన సమయంపై సమీక్ష జరిపారు. గ్రామ స్థాయిలో సమర్థవంతమైన నిఘా, పల్లెనిద్ర ప్రోగ్రామ్స్ మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రతి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు టెక్నాలజీ వినియోగించుకొని సీసీటీవీ నిఘా, డ్రోన్ నిఘా పెంచాలని నేర నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించిన జిల్లా ఎస్పీ, ప్రతి కేసును నాణ్యమైన దర్యాప్తుతో నిర్దేశిత గడువులో పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యల పరిష్కారానికి సత్వర స్పందన చూపాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల కవరేజీని సమీక్షించి, కెమెరాలు లేని ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, నేరాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి స్థానిక ప్రజల సహకారంతో సీసీటీవీ ప్రాజెక్టు ద్వారా త్వరితగతిన కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నేరాల నివారణ, దర్యాప్తులో సీసీ కెమెరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడం, డిజిటల్ రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత, రిసెప్షన్ నిర్వహణ, ప్రజలకు అందించే సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. రాత్రి గస్తీలు, విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలు, అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా, డ్రోన్ సర్వైలెన్స్, కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన జిల్లా ఎస్పీ వారి సంక్షేమం, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, పని పరిస్థితులపై ఆరా తీసి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజల పట్ల సేవాభావంతో పనిచేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు విశ్వసనీయమైన పోలీసింగ్ అందించాలని సూచించారు. ఈ తనిఖీలో నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్‌బీ-1 సీఐ దశరథ రామారావు, ఇందుకూరుపేట ఎస్ఐ జి. నవీన్ కుమార్ తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

**ప్రగతి సేవా సంస్థ వితరణ**




గూడూరు (సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరులోని బనింగ్ సాహెబ్ పేట అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఒక మంచి కార్యక్రమం జరిగింది. ప్రగతి కుటుంబ సభ్యులు ఇంతియాజ్ ఆర్థిక సహాయంతో.. చిన్నారులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను, పాఠశాల అవసరాల కోసం గ్యాస్ స్టవ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. గతంలో కూడా 50కి పైగా కేంద్రాలకు బీరువాలు, ఫ్యాన్లు, చాపలు అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన వస్తువులను అందించామని గుర్తు చేశారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలను అంగన్‌వాడీలకే పంపించాలని, అది వారి భవిష్యత్తుకు మంచి పునాది అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ సుజనా, టీచర్లు సృజన, భార్గవి, షాహిదా మరియు ప్రగతి సేవా సంస్థ కుటుంబ సభ్యులు కాటూరి శ్రీనివాసులు పయ్యావుల మురళి నాయుడు వాచి షాప్ రాము కోట వెంకటేశ్వర్లు సంచి ముసు ప్రసాద్ వెంకట్రావు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు: బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లెలో గ్రామసభ నిర్వహించిన జనార్ధన్ రెడ్డి**

**వైసీపీ హయాంలో బలగానపల్లెలో అభివృద్ధి శూన్యమని విమర్శ**

**బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని వైసీపీ నిలిపేసిందని మండిపాటు**



అమరావతి, సింధూరదర్శిని: బనగానపల్లెలో నిర్వహించిన గ్రామసభలో రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. బ్రహ్మంగారు నడయాడిన పవిత్రమైన బనగానపల్లెలో గత ఐదేళ్ల వైసీపీ హయాంలో అభివృద్ధి శూన్యమని, కేవలం అరాచక పాలనే సాగిందని మండిపడ్డారు. వైసీపీ పాలనలో జగన్ గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని వైసీపీ నిలిపివేసిందని, తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక 70 శాతం పనులు పూర్తి చేశామన్నారు. అలాగే 41 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కూడా పూర్తి చేశామని వెల్లడించారు. ఐదేళ్లలో రాయలసీమ కోసం వైసీపీ ఏం చేసింది? తామేం చేశామో ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని దమ్ముంటే చర్చకు రావాలంటూ మంత్రి సవాల్ విసిరారు.

# మహిళలకు జ్యూట్ బ్యాగుల పై శిక్షణ



గూడూరు( సింధూర దర్శిని) 9 జూలై నెల్లూరు జిల్లా ; గూడూరు పట్టణంలోని ఆంధ్ర మహిళా మండలి కార్యాలయంలో మహిళా మండలి మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ వారి సహకారంతో మహిళలకు జ్యూట్ బ్యాగుల శిక్షణ కార్యక్రమాన్ని మహిళా మండలి మరియు క్లబ్ సభ్యులు పరిశీలించారు. మహిళల ఉత్సాహంగా బ్యాగుల తయారీ పై శిక్షణ పొందుతున్నారు. గూడూరు పట్టణంలో ఆంధ్ర మహిళా మండలి మరియు ఇన్నర్ మిల్క్ క్లబ్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ వారి సహకారంతో గత వారం రోజుల నుండి జరుగుతున్న జూట్ బ్యాగుల శిక్షణ కార్యక్రమాన్ని క్లబ్ సభ్యులు పరిశీలించారు. క్లబ్ ట్రెజరర్ డాక్టర్ రోహిణి మాట్లాడుతూ వారం రోజుల్లోనే మహిళలు ఎంతో చక్కగా జ్యూట్ బ్యాగుల తయారీ పై శిక్షణ పొందారని ఇంటి వద్ద మహిళలు జూట్ బ్యాగులు తయారు చేసి అమ్మకాలు చేసుకోవచ్చని తెలిపారు. మహిళలకు రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు క్లబ్ ద్వారా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లను ప్రజలు వాడకుండా జ్యూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నిర్మల ,సెక్రటరీ సుప్రియ ,విష్ణు వందన, ప్రభా రెడ్డి, సుప్రజ ,పరంజ్యోతి ,లహరి, ఉష పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

మాచర్ల, సింధూరదర్శిని:మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని ఎరువుల సరఫరా, విక్రయాలపై అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మాచర్ల పట్టణంలోని మార్క్ ఫెడ్ ఆగ్రో సర్వీస్ సెంటర్, బాలాజీ ఫెర్టిలైజర్స్, వెల్దుర్తి మండలం సిరిగిరిపాడులోని అజయ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి యం జగ్గారావు, మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకులు వి జగదీశ్వర రెడ్డి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ మాచర్ల మండలంలో గురువారం వరకు సుమారు 12 వేల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా అవసరమైన రైతులు 2 నుండి 3 రోజులు ముందుగానే తమ అవసరం మేరకు ఏపీఏఎంఐఎస్ యాప్ ద్వారా కొనుగోలు చేయవచ్చని సూచించారు. యూరియా ఒక బస్తా గరిష్ఠంగా 266 రూపాయల 50 పైసలకు మించి కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు. ఏవైనా డీలర్లు ఎంఆర్పి కన్నా ఎక్కువకు అమ్మితే వెంటనే మండల వ్యవసాయ అధికారికి, సహాయ వ్యవసాయ సంచాలకుడికి లేదా జిల్లా వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల డీలర్లు అందరూ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం చేయాలని, ఎంఆర్పి ధరకే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మండల వ్యవసాయ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేసి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో మాచర్ల, వెల్దుర్తి మండలాల వ్యవసాయ అధికారులు డి పాపకుమారి, టి బాలాజీ గంగాధర్, వ్యవసాయ విస్తరణ అధికారి మార్కండేయులు పాల్గొన్నారు.

## షిరిడీ సాయినాధునికి ప్రత్యేక పూజలు



క్రోసూరు సింధూరదర్శిని: మండల కేంద్రం క్రోసూరు లో కొలువైయున్న శ్రీ షిరిడీ సాయినాధునికి బాబా వారికి ప్రీతికరమైన వారం గురువారం సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి బాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమాంత్రోచరణం మధ్య అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కే ఆంజనేయ రెడ్డి కళ్యాణి పార్సిల్ సర్వీస్ వారు మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు భజన మండలి కీర్తనలు సాయిబాబా నామస్మరణలతో ఆలయంలో భక్తులు పరవశించిపోయారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయినాధుని ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మన్నెం వెంకట్రావు కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించారు మన్నెం వెంకట్రావు చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆలయంలో భక్తులకు ప్రతి గురువారం దాతల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు

## మాచర్ల అర్బన్ ఎస్ఐ రమేష్‌కు వాసవి క్లబ్ ఘన సన్మానం



మాచర్ల సింధూరదర్శిని: వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మాచర్ల అర్బన్ ఎస్ఐ రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎస్ఐ రమేష్ గతంలో మాచర్ల ప్రాంతంలో సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల ఆదరణ పొందారని కొనియాడారు. అదే సేవా స్ఫూర్తితో భవిష్యత్తులోనూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన ఎస్ఐ రమేష్ వాసవి క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చుండూరు సత్యనారాయణ, కార్యదర్శి బొచ్చు రాజ్‌కుమార్, వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరరావు, రీజియన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధుల వెంకట నాగేశ్వరరావు, గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశం





### దిశానిర్దేశం చేసిన రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్

వినుకొండ, సింధూరదర్శిని:విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఈరోజు ఏపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్.మాధవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఎస్సీ మోర్చా చేపట్టబోయే వివిధ సేవా, రాజకీయ కార్యక్రమాలపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. దళిత సమాజం అభివృద్ధి కోసం పార్టీ పరంగా చేయాల్సిన పోరాటాలు, క్షేత్రస్థాయి వ్యూహాలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ అధ్యక్షతన జరిగింది. ఎస్సీ మోర్చా బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రాముఖ్యత కలిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎనుముల నాగేశ్వరరావు తో పాటు ఎస్సీ మోర్చాకు చెందిన పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, పదాధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన





క్రోసూరు సింధూరదర్శిని: ఖరీఫ్ సీజన్‌లో వరి పత్తి పంటలలో రైతులు నాణ్యమైన దిగుబడులు సాధించడానికి సమగ్ర యాజమాన్య పద్ధతులు ఎంతో కీలకమని డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ తెలిపారు క్రోసూరు మండలంలోని దొడ్లేరు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో గురువారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం నగేష్ రైతులకు అధిక రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడానికి ప్రత్యామ్నాయ ఎరువులైన జీవన ఎరువులు పచ్చిరొట్ట ఎరువులు సేంద్రియ ఎరువులు వానపాముల ఎరువులను వాడటం భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఆధారంగా ఎరువులను వాడుకున్నట్లయితే సాగు ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలను సాగు చేపట్టాలన్నారు అలాగే వేసుకునే పంటల విషయంలో కందిలో మొక్కజొన్న ఆముదాలు అంతర పంటగా వేసుకోవాలని వరి మాగాణి భూముల్లో వరి కుదరని పక్షంలో రాగి కొర్ర వేసుకోవాలని సూచించారు మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ యూరియా మరియు డి ఏ పి ఎపి ఐ ఎం ఎస్ ఆన్లైన్ వ్యవస్థ ద్వారా రైతు తాను సాగు చేసినటువంటి పంటకు శాస్త్రవేత్తలు సూచించిన మోతాదును బట్టి రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు ఈ విధానంలో కౌలు రైతులు ఎండోమెంట్ భూముల్లో సాగు చేసే రైతులకు కూడా పంట ఆధారంగా శాస్త్రవేత్తలు సూచించిన మోతాదుల ప్రకారం ఎరువులు అందజేయబడతాయని తెలిపారు అందువల్ల రైతులందరూ తమ సమీప రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి జాబితాలో తమ పేరు ఉందో లేదో తమకు సంబంధించిన అన్ని సర్వే నెంబర్లు విస్తీర్ణ వివరాలు సరిగా నమోదయ్యాయో లేదో అలాగే ఈ ఖరీఫ్ సీజన్లో సాగు చేయుచున్న పంట వివరాలు సరిగా నమోదయ్యాయో లేదో ధ్రువీకరించుకోవాలిసిందిగా సూచించారు ఏదైనా సర్వే నెంబరు పేరు లేదా విస్తీర్ణం నమోదు కాకపోయినా లేదా తక్కువగా నమోదయి ఉన్నా సంబంధిత రైతు సేవా కేంద్రంలో తిరిగి నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు కార్యక్రమం పై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు

# పెద్ద నెమలిపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం






రాజుపాలెం సింధూరదర్శిని: మండలంలోని పెద్ద నెమలిపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైద్య అధికారి గోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ మరియు డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ రాజ్యలక్ష్మి ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారుల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కోట నెమలిపురి మరియు నకరికల్లు మండలం నందు ఆయుర్వేద ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలను మండలంలోని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ రాజ్యలక్ష్మి కోరుచున్నారు. సీజన్ మారుతుంది కాబట్టి సీజన్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించవలనని మరియు ఆహార పదార్థాలు వేడివేడిగా ఉన్నాయి తీసుకొని బయట లభించే రోడ్డుపైన లభించే తినుబండారాలు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని తెలియపరిచారు. మురికి కాలువల శుభ్రంగా ఉంచుకోవాలని లేనిచో దోమల అభివృద్ధి చెంది దోమ కాటు వలన అనేక రకాల జ్వరాలు ఫైలేరియా మలేరియా డెంగ్యూ చికెన్ గనియ మొదలగు వ్యాధులు వస్తాయని తెలియపరచి వాటి నివారణ గురించి తెలియపరిచారు.

డాక్టర్ రాజలక్ష్మి స్త్రీలకు సంబంధించిన వ్యాధుల పైన అవగాహన కల్పించి తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను ముఖ్య అతిథి శ్రీమతి నాగమల్లేశ్వరి ప్రధానోపాధ్యాయురాలు గారిచేత పంపిణీ చేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో శిబిరంలో 380 మందికి సేవలు అందించినట్టు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ రాజలక్ష్మి తెలియపరిచారు వెంకటరమణ యోగా టీచర్ యోగా యొక్క ప్రాముఖ్యత తెలియపరచి ప్రాణయామము ధ్యానము యోగా చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాలార్ సాబ్ రామకృష్ణ శ్రీనివాసరావు పద్మావతి శ్రీదేవి అనంతలక్ష్మి శ్రీనివాసరావు మాధవరావు మొదలగు ఉపాధ్యాయ బృందం, ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు.

## వేమారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

మాచర్ల, సింధూరదర్శిని: వెల్దుర్తి మండల టిడిపి యువ నాయకులు పులుసు వేమారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి, స్థానిక రవితేజ హాస్పిటల్ నందు వైద్య చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురువారం హాస్పిటల్‌కి వెళ్లి ఆయనను పరామర్శించారు. అందిస్తున్న వైద్య చికిత్సను వైద్యులను అడిగి ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని వేమారెడ్డికి ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు వెల్దుర్తి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ఆఫీసులో ఈ ఒక్క అలవాటు.. మెదడుపై తీవ్ర ప్రభావం చూపొచ్చు!



**ల్యాప్‌టాప్ వైపు వంగి కూర్చోవద్దంటున్న నిపుణులు**

**మెదడుకు రక్తప్రసరణపై ప్రభావం ఉండొచ్చని హెచ్చరిక**

**మెడ నొప్పి, తలనొప్పి వచ్చే అవకాశమూ ఉంటుందని వెల్లడి**

**ప్రతి గంటకు ఒకసారి లేవాలని సూచన**

**మానిటర్‌ను కళ్ల స్థాయిలో ఉంచుకుంటే మేలు**

రోజంతా కంప్యూటర్ ముందు కూర్చొని పనిచేసే ఉద్యోగులు ఒక అలవాటు విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తు న్నారు. ల్యాప్‌టాప్ వైపు తలను ముందుకు వంచి గంటల తరబడి పనిచేయడం మెదడు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇది కేవలం మెడ నొప్పికే కాదు.. రక్తప్రసరణ, ఏకాగ్రతపై కూడా ప్రభవం చూపొచ్చని వివరిస్తున్నారు.

సాధారణంగా ఎనిమిది గంటల ఉద్యోగ సమయంలో చాలామంది ఆరు గంటలకుపైగా కుర్చీలోనే కూర్చుంటారు. ఎక్కువసేపు ఒకే భంగిమలో ఉండటం వల్ల శరీరానికి అవసరమైన కదలిక తగ్గిపోతుంది. ముఖ్యంగా తలను ముందుకు వంచి పనిచేసే అలవాటు మెడపై అదనపు ఒత్తిడి పెంచుతుంది. దీంతో మెదడుకు వెళ్లే రక్తప్రసరణ కూడా కొంత మేర ప్రభావితమయ్యే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ అలవాటును వైద్యులు 'ఫార్వర్డ్ హెడ్ పోశ్చర్'గా పిలుస్తారు. దీని వల్ల మెడ కండరాలపై ఒత్తిడి పెరగడం, తలనొప్పి, అలసట, భుజాల నొప్పి, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు రావచ్చు. రోజుకు ఆరు గంటలకుపైగా కంప్యూటర్ ముందు పనిచేసేవారిలో బాడీ బ్యాలెన్స్ కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

ఈ సమస్యను తగ్గించాలంటే ఒకేసారి గంటల తరబడి కూర్చోకుండా మధ్య మధ్యలో లేవాలి. ప్రతి 30 నుంచి 60 నిమిషాలకు ఒకసారి నిలబడి కొద్దిసేపు నడవడం మంచిది.

మెడ, భుజాలకు తేలికపాటి వ్యాయామాలు చేయాలి. ల్యాప్‌టాప్ లేదా మానిటర్‌ను కళ్ల స్థాయిలో ఉంచుకోవాలి. దీంతో మెడపై ఒత్తిడి తగ్గుతుంది.

ఫోన్‌లో మాట్లాడేటప్పుడు నడవడం, వీలైతే కొంతసేపు స్టాండింగ్ డెస్క్‌ను ఉపయోగించడం, రోజంతా తగినంత నీరు తాగడం కూడా ఉపయోగపడతాయి. సహజ కాంతి ఉండే చోట పనిచేయడం వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కలిగే కొన్ని దుష్ప్రభావాలు రోజూ వ్యాయామం చేయడం వల్ల తగ్గే అవకాశం ఉంది. అయితే వ్యాయామం చేస్తున్నామని రోజంతా ఒకే చోట కూర్చోవడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. రోజుకు కనీసం 60 నుంచి 75 నిమిషాల మోస్తరు శారీరక వ్యాయామం చేస్తూ, మధ్య మధ్యలో శరీరాన్ని కదిలిస్తే మెదడు, శరీరం రెండూ ఆరోగ్యంగా ఉంటాయని సూచిస్తున్నారు.

# ఇక్కడ ప్రభుత్వమే అద్దెకు ఇళ్లు ఇస్తుంది!

**యూరప్ నగరాల్లో అద్దెల భారం..**

**వియన్నాలో మాత్రం భిన్నమైన పరిస్థితి**

**నగర జనాభాలో సగం మందికి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నివాసం**

**లండన్, ప్యారిస్ వంటి నగరాలతో పోలిస్తే మూడో వంతుకే అద్దెలు**

**సెక్యూరిటీ డిపాజిట్లు, ఏజెన్సీ ఫీజులు లేకుండా అందుబాటులో ఫ్లాట్లు**

**ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా వియన్నాకు గుర్తింపు**



యూరప్‌లోని పలు దేశాల రాజధానుల్లో అద్దెలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో, ఆస్ట్రియా రాజధాని వియన్నా విభిన్నమైన పంథాను అనుసరిస్తోంది. తన విశిష్టమైన 'సోషల్ హౌసింగ్' విధానంతో నగర ప్రజలకు సరసమైన ధరలకే అద్దెకు నివాస వసతిని కల్పిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. నగర జనాభాలో దాదాపు సగం మంది ప్రభుత్వ ఆధ్వర్యంలోని గృహాల్లోనే నివసిస్తుండటం ఇక్కడి ప్రత్యేకత. వియన్నా మున్సిపల్ హౌసింగ్ అథారిటీ 'వినర్ వోనెన్' సుమారు 2,20,000 ఫ్లాట్లను నిర్వహిస్తుండగా, ఇతర లాభాపేక్ష లేని సంస్థలు మరో 2,00,000 సబ్సిడీ గృహాలను పర్యవేక్షిస్తున్నాయి. కేవలం నిరుపేదలే కాకుండా మధ్యతరగతి ప్రజలు కూడా ఈ పథకానికి అర్హులు కావడం విశేషం. దీనివల్ల నగరంలో సామాజిక అంతరాలు లేకుండా విభిన్న ఆదాయ వర్గాల వారు కలిసి జీవించే ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ గృహాల్లో నివసించే వారికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రధానంగా సెక్యూరిటీ డిపాజిట్లు, ఏజెన్సీ ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ద్రవ్యోల్బణం 5 శాతాన్ని మించితే తప్ప అద్దెలను పెంచరు. ఈ నిబంధనల కారణంగా లండన్, ప్యారిస్, డబ్లిన్ వంటి నగరాల్లోని అద్దెలతో పోలిస్తే, వియన్నా వాసులు కేవలం మూడో వంతు మాత్రమే చెల్లిస్తున్నారు. గృహాలను ప్రైవేటీకరించకుండా ప్రభుత్వమే తన నియంత్రణలో ఉంచుకోవడం ఈ విధానం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం. ఈ విధానం విజయవంతమైనప్పటికీ కొన్ని సవాళ్లు కూడా లేకపోలేదు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా గృహాల లభ్యత లేకపోవడంతో నిరీక్షణ జాబితాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ గృహాలకు అర్హత లేని వారు ప్రైవేట్ మార్కెట్‌లో అధిక అద్దెలు వెచ్చించాల్సి వస్తోంది. ఏదేమైనప్పటికీ, సుమారు శతాబ్ద కాలంగా ప్రజా గృహ నిర్మాణ రంగంపై వియన్నా ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ అక్కడి ప్రజలకు గొప్ప ఆర్థిక భద్రతను కల్పిస్తోంది. ఈ విశిష్ట విధానం కారణంగానే ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్యమైన నగరాల్లో ఒకటిగా వియన్నా నిరంతరం ప్రశంసలు అందుకుంటోంది.

# స్టాక్ మార్కెట్లకు మళ్లీ జోష్.. లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు లాభాలతో ముగిశాయి. రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, పీఎస్‌యూ బ్యాంక్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఫలితంగా బీఎస్ఈ సెన్సెక్స్ 238.22 పాయింట్ల లాభంతో 76,741.82 వద్ద స్థిరపడింది. ఇక, ఎన్ఎస్ఈ నిఫ్టీ 80.75 పాయింట్లు పెరిగి 23,962.80 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో సన్ ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలిచి మార్కెట్లకు ఊతమిచ్చాయి. అయితే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ నష్టపోవడంతో సూచీల లాభాలు పరిమితమయ్యాయి. మరోవైపు, బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు ఉత్తమ పనితీరు కనబరిచాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.38 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.80 శాతం మేర లాభపడ్డాయి. దేశీయంగా మెరుగైన వర్షపాతం, కంపెనీల వాల్యుయేషన్లు వంటి అంశాలు మార్కెట్‌కు సానుకూలంగా ఉన్నాయని, అయితే అమెరికా ఫెడ్ మినిట్స్ ద్రవ్యోల్బణంపై ఆందోళన వ్యక్తం చేయడం ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఆస్ట్రేలియాకు మోదీ నిజమైన మిత్రుడు'.. ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్

**మెల్‌బోర్న్‌లో భారతీయుల సభలో ప్రశంసలు - భారత్‌తో బంధం మరింత బలపడిందన్న వ్యాఖ్యలు**

**2023 అహ్మదాబాద్ పర్యటనను గుర్తు చేసిన ఆల్బనీస్ - క్లిష్ట పరిస్థితుల్లో ముందు స్పందించేది భారతీయులేనని కితాబు**

**భారతీయుల వల్ల ఆస్ట్రేలియా బలమైన దేశంగా మారిందని వ్యాఖ్య**

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ మరోసారి ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీ ఆస్ట్రేలియాకు నిజమైన మిత్రుడని, తనకు ఎంతో ఆప్తుడని అన్నారు. మెల్‌బోర్న్‌లో జరిగిన 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో భారతీయులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మెల్‌బోర్న్‌లోని మార్వెల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భారతీయులు హాజరయ్యారు. ఎన్నో చారిత్రక కార్యక్రమాలకు ఈ స్టేడియం వేదికగా నిలిచిందని, కానీ భారతీయుల ఈ సమావేశం అత్యంత ప్రత్యేకమైందని ఆల్బనీస్ అన్నారు. ఈ సభలో కనిపిస్తున్న ఉత్సాహమే భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న బలమైన బంధానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానిగా తాను రెండుసార్లు భారత్‌లో పర్యటించే అవకాశం దక్కిందని ఆల్బనీస్ గుర్తు చేసుకున్నారు. భారతదేశ అందాలు, ప్రజల ఆతిథ్యం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. 2023లో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మోదీతో కలిసి రథంలో ప్రయాణించిన అనుభవాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు. అప్పట్లో గుజరాత్‌లో చూసిన ఆప్యాయత, ఇప్పుడు ఈ సభలోనూ కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. భారత సంతతి ప్రజలు ఆస్ట్రేలియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆల్బనీస్ కొనియాడారు. ఆరోగ్యం, ఐటీ వంటి రంగాల్లో తమ



సేవలు అందిస్తున్నారని చెప్పారు. చిన్న వ్యాపారాల అభివృద్ధికి తోడ్పడటంతో పాటు విద్యా రంగాన్ని కూడా బలోపేతం చేస్తున్నారని తెలిపారు. క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు ముందుగా స్పందించి సాయం చేసేది భారతీయులేనని వెల్లడించారు.

భారతీయుల వల్ల ఆస్ట్రేలియా మరింత బలమైన, వైవిధ్యభరితమైన దేశంగా మారిందని ఆల్బనీస్ అన్నారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య బంధాన్ని మరింత బలపరిచే సజీవ వారధి భారత సంతతి ప్రజలేనని కొనియాడారు.

# 'బంగారం తీసుకుని మమ్మల్ని వదిలేయండి

## హైవేపై భార్య వేడుకున్నా ఆగని దాష్టీకం

**బెంగళూరు-మైసూరు ఎక్స్‌ప్రెస్‌వేపై కుటుంబంపై దాడి**

**చిన్న ప్రమాదం తర్వాత వెంబడించి దాడి చేసిన దుండగులు**

**బంగారం ఆఫర్ చేసిన ఆగని దాష్టీకం**

**డాష్‌క్యామ్ వీడియో ఆధారంగా ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు**



కర్ణాటకలోని అత్యంత రద్దీగా ఉండే జాతీయ రహదారుల్లో ఒకటైన బెంగళూరు-మైసూరు ఎక్స్‌ప్రెస్‌వేపై దారుణమైన ఘటన చోటుచేసుకుంది. పసిబిడ్డలతో ప్రయాణిస్తున్న ఒక కుటుంబాన్ని వెంబడించి, దుండగులు వారిపై దాడికి తెగబడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో, పోలీసులు స్పందించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న సాగర్ కుమార్ (37), ఆదివారం రాత్రి తన కుటుంబంతో కలిసి మైసూరు నుంచి బెంగళూరుకు కారులో బయలుదేరారు. ఆయనతో పాటు భార్య, తల్లి, ఇద్దరు పిల్లలు (వారిలో ఒకరు 10 నెలల పసికందు) ఉన్నారు. శ్రీరంగపట్నం టోల్ ప్లాజా వద్ద వీరి కారు, మరో మారుతి స్విఫ్ట్ కారును స్వల్పంగా ఢీకొట్టింది. ఆ సమయంలో గొడవ సద్దుమణిగినట్లు కనిపించినా, స్విఫ్ట్ కారులోని వ్యక్తులు సాగర్ వాహనాన్ని వెంబడించారు. మండ్య జిల్లాలోని మద్దూరు సమీపంలో తమ వాహనాలతో వారని అడ్డగించి దాడికి దిగారు. వారి వెనుక వస్తున్న మరో వాహనంలోని డాష్‌క్యామ్‌లో ఈ దాడి దృశ్యాలు రికార్డయ్యాయి. నిందితులు సాగర్‌ను కారులోంచి బయటకు లాగి విచక్షణారహితంగా పిడిగుద్దులు కురిపించారు. తన భర్తను రక్షించేందుకు కారు దిగిన సాగర్ భార్య, పసిబిడ్డ ఉన్నాడని, కావాలంటే తన ఒంటిపై ఉన్న బంగారం తీసుకెళ్లాలని, తమను వదిలేయాలని వేడుకుంది. అయినప్పటికీ దుండగులు కనికరించకుండా దాడిని కొనసాగించారు. చివరకు అటుగా వెళ్తున్న ఇతర ప్రయాణికులు జోక్యం చేసుకోవడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సోమవారం సాగర్ అందించిన ఫిర్యాదు మేరకు మద్దూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వైరల్‌గా మారిన వీడియో ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు, బెంగళూరుకు చెందిన క్యాబ్ డ్రైవర్లు సహా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడికి ఉపయోగించిన రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు సాగర్ మాట్లాడుతూ, వీడియో ఆధారం ఉండటం వల్లే తనకు న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాతీయ రహదారులపై మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

# సహచరుడికి కడసారి వీడ్కోలు.. కన్నీటిపర్యంతమైన రషీద్ ఖాన్, గుర్బాజ్..

ఆఫ్ఘనిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షాపూర్ జద్రాన్ కన్నుమూత - అరుదైన వ్యాధితో ఢిల్లీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

జద్రాన్ మృతితో ఆఫ్ఘన్ క్రికెట్ జట్టులో తీవ్ర విషాదం - సహచరుడికి నివాళులర్పిస్తూ కన్నీటిపర్యంతమైన రషీద్, గుర్బాజ్

ప్రపంచకప్‌లో దేశానికి తొలి విజయాన్ని అందించిన హీరోగా గుర్తింపు



ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ ప్రపంచంలో తీవ్ర విషాదం నెలకొంది. రెండు రోజుల కింద ఆ జట్టు మాజీ ఫాస్ట్ బౌలర్ షాపూర్ జద్రాన్ (38) కన్నుమూసిన విషయం తెలిసిందే. 'హెమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసైటోసిస్' అనే అరుదైన రుగ్మతతో చాలా కాలంగా పోరాడుతున్న జద్రాన్, న్యూఢిల్లీలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. తన 39వ పుట్టినరోజుకు కేవలం ఒక్కరోజు ముందు మరణించడం అభిమానులను, సహచరులను తీవ్రంగా కలచివేసింది. షాపూర్ మృతివార్త తెలియగానే ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ), ఆటగాళ్లు శోకసంద్రంలో మునిగిపోయారు. తమ మాజీ సహచరుడికి నివాళులు అర్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్, వికెట్ కీపర్-బ్యాటర్ రహ్మానుల్లా గుర్బాజ్ కన్నీటిపర్యంతమయ్యారు. జద్రాన్‌ను స్మరించుకుంటూ వారు భావోద్వేగానికి గురైన దృశ్యాలు ఆఫ్ఘన్ జట్టులోని అనుబంధాన్ని తెలియజేశాయి. ఆఫ్ఘన్ క్రికెట్ ప్రస్థానంలో షాపూర్ జద్రాన్ ఒక మార్గదర్శకుడిగా నిలిచాడు. తన పేస్, దూకుడైన సంబరాలతో గుర్తింపు పొందిన ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్, 2009 నుంచి 2020 మధ్య దేశం తరపున 44 వన్డేలు, 36 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 80అంతర్జాతీయ వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా 2015 ప్రపంచకప్‌లో ఆఫ్ఘన్ సాధించిన మొట్టమొదటి చారిత్రక విజయంలో అతడు కీలకపాత్ర పోషించాడు. స్కాట్లాండ్‌పై జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో చివరి వికెట్‌కు క్రీజులో నిలిచి, గెలుపు పరుగులు సాధించి దేశానికి చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. "గౌరవం, ధైర్యం, గర్వంతో దేశానికి సేవ చేసిన ఆటగాడు షాపూర్" అని ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తన ప్రకటనలో కొనియాడింది. అతని పోరాట స్ఫూర్తి ఎందరో యువ క్రికెటర్లకు ఆశను, ప్రేరణను ఇచ్చిందని పేర్కొంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి జద్రాన్ భారత్‌లో చికిత్స పొందాడు. రషీద్ ఖాన్, ఏసీబీ అధికారులు అతడికి మెడికల్ వీసా వేగంగా వచ్చేలా సాయపడ్డారు. అనారోగ్యంతో ఉన్న సమయంలో మాజీ కెప్టెన్ అస్గర్ ఆఫ్ఘన్ తరచూ అతడిని పరామర్శించడం జరిగింది. మొదట కోలుకుంటున్నట్లు కనిపించినా, డెంగ్యూ, ఇతర ఇన్ఫెక్షన్ల కారణంగా అతని ఆరోగ్యం క్షీణించింది.

షాపూర్ జద్రాన్ మృతి పట్ల ఐసీసీ ఛైర్మన్ జై షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆఫ్ఘన్ క్రికెట్‌కు అతడు చేసిన సేవలను కొనియాడారు. జద్రాన్ భౌతికకాయాన్ని కాబూల్‌కు తరలించి, ఈద్గా మసీదులో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సహచర ఆటగాళ్లు, అధికారులు, అభిమానులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

# "అతడ్ని తొలగించండి".. బెన్ స్టోక్స్ పోస్ట్‌తో కలకలం!

స్టోక్స్ రిటైర్మెంట్ వీడియోపై ఈసీబీకి ఐసీసీ నోటీసులు

"Sack him" అంటూ స్టోక్స్ సంచలన పోస్ట్

మ్యాచ్ జరుగుతుండగా డ్రెస్సింగ్ రూమ్ ఫుటేజ్ విడుదల

ఐసీసీ యాంటీ కరప్షన్ నిబంధనల ఉల్లంఘన ఆరోపణలు

స్టోక్స్ వ్యాఖ్యలతో రాజుకున్న కొత్త వివాదం



ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ సోషల్ మీడియాలో చేసిన ఒకే ఒక్క పోస్ట్ ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో కలకలం రేపింది. "అతడ్ని తొలగించడండి" అంటూ అతను పెట్టిన రెండే పదాల కామెంట్ పెద్ద దుమారానికి దారితీసింది. తన రిటైర్మెంట్ వీడియో విషయంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ)పై ఐసీసీ విచారణ జరుపుతోందన్న వార్తలపై స్టోక్స్ ఈ విధంగా ఘాటుగా స్పందించాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన ట్రెంట్ బ్రిడ్జ్ టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌కు స్టోక్స్ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, మ్యాచ్ నాలుగో రోజు ఆట జరుగుతుండగానే, డ్రెస్సింగ్ రూమ్‌లో సహచరులకు ఈ విషయం చెబుతున్న భావోద్వేగ వీడియోను ఈసీబీ సోషల్ మీడియాలో విడుదల చేసింది. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్రంగా స్పందించింది. మ్యాచ్ జరుగుతుండగా డ్రెస్సింగ్ రూమ్ నుంచి ఆడియోతో కూడిన వీడియోను ప్రసారం చేయడం ఐసీసీ నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ ఈసీబీకి నోటీసులు జారీ చేసింది. ఐసీసీ యాంటీ-కరప్షన్ నిబంధనలలో భాగంగా ప్లేయర్స్ అండ్ మ్యాచ్ అఫీషియల్స్ ఏరియాస్ (ప్రామీూూ) రూల్స్ చాలా కఠినంగా ఉంటాయి. మ్యాచ్ సమయంలో డ్రెస్సింగ్ రూమ్‌లో ఎలాంటి రికార్డింగ్ పరికరాలను అనుమతించరు. ఈసీబీ ఈ నిబంధనలను ఉల్లంఘించిందని ఐసీసీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈసీబీపై ఐసీసీ విచారణ జరుపుతోందన్న వార్తను రీపోస్ట్ చేసిన స్టోక్స్, దానికి 'ఘుఎని ఫ్టుఅఎ...' అని క్యాప్షన్ జోడించాడు. స్టోక్స్ ఈ వ్యాఖ్య ఎవరిని ఉద్దేశించి చేశాడనే దానిపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఈసీబీలోని ఎవరో అధికారిపై అసంతృప్తితో ఈ వ్యాఖ్య చేశాడా, లేక సరదాగా అన్నాడా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. ప్రస్తుతం ఈ వివాదంపై ఐసీసీ గానీ, ఈసీబీ గానీ అధికారికంగా స్పందించలేదు. మరోవైపు, పాకిస్థాన్‌తో త్వరలో జరగనున్న సిరీస్ కోసం ఇంగ్లండ్ కొత్త టెస్ట్ కెప్టెన్ వేటలో ఉంది.

# ఏపీలో కారుణ్య మరణంపై స్పష్టత.. అమల్లోకి కొత్త నిబంధనలు

కారుణ్య మరణంపై మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం - సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిబంధనలు

'లివింగ్ విల్' ద్వారా చికిత్సపై ముందుగానే నిర్ణయం తీసుకునే అవకాశం

రెండు దశల మెడికల్ బోర్డుల పరిశీలన తర్వాతే అమలుకు అనుమతి

అమరావతి, సింధూరదర్శిని: ఆంధ్రప్రదేశ్‌లో నిష్క్రియాత్మక కారుణ్య మరణం (ప్యాసివ్ యూథనేషియా) అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. కోలుకునే అవకాశం లేని వ్యాధులతో బాధపడుతున్న రోగులకు జీవనాధార వ్యవస్థలను ఉపసంహరించుకోవడానికి వీలు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ జులై 8న ఈ విధివిధానాలకు అధికారికంగా ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన 'గౌరవప్రదంగా మరణించే హక్కు'కు అనుగుణంగా ఈ నిబంధనలను రూపొందించారు. ప్యాసివ్ యూథనేషియా అంటే కోలుకోలేని స్థితిలో ఉన్న రోగులకు వెంటిలేటర్లు, ఫీడింగ్ ట్యూబ్‌లు వంటి కృత్రిమ వైద్య సహాయాన్ని నిలిపివేసి, వారు సహజంగా మరణించేందుకు అనుమతించడం. ఇది భారతదేశంలో నిషేధించబడిన 'యాక్టివ్ యూథనేషియా'కు భిన్నమైనది. సుప్రీంకోర్టు 2018లో 'కామన్ కాజ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో చారిత్రాత్మక తీర్పునిస్తూ ప్యాసివ్



యూథనేషియాకు అనుమతించినప్పటికీ, రాష్ట్ర స్థాయిలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో ఇప్పటివరకు అనిశ్చితి నెలకొంది.

**మార్గదర్శకాలలోని ముఖ్యాంశాలు**

ఈ కొత్త నిబంధనల ప్రకారం, స్పృహలో ఉన్న ఏ వ్యక్తి అయినా 'అడ్వాన్స్ డైరెక్టివ్' (ముందస్తు వీలునామా) రాసుకోవచ్చు. దీని ద్వారా భవిష్యత్తులో తనకు ఎలాంటి చికిత్స అందించాలో లేదా నిలిపివేయాలో ముందుగానే నిర్ణయించుకునే అవకాశం ఉంటుంది. ఇద్దరు సాక్షుల సమక్షంలో నోటరీ లేదా గెజిటెడ్ అధికారి ద్వారా ఈ పత్రాన్ని ధృవీకరించుకోవాలి. ఒకవేళ రోగి పరిస్థితి విషమించి, చికిత్స ఫలించదని భావిస్తే సంబంధిత ఆసుపత్రి ఒక 'ప్రైమరీ మెడికల్ బోర్డు'ను ఏర్పాటు చేయాలి. ఈ బోర్డు 48 గంటల్లోగా తన నివేదికను సమర్పిస్తుంది. వారి సిఫార్సుల అనంతరం, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) నేతృత్వంలోని 'సెకండరీ మెడికల్ బోర్డు' తుది నిర్ణయం తీసుకుంటుంది. కుటుంబ సభ్యుల అంగీకారం, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌కు సమాచారం అందించిన తర్వాతే వైద్య సహాయాన్ని నిలిపివేస్తారు. ఈ నిబంధనల అమలును డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారు. తాజా మార్గదర్శకాల వల్ల రోగుల కుటుంబాలపై మానసిక, ఆర్థిక భారం తగ్గడంతో పాటు, వైద్యులకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.



# 100వ టీ20కి చేరువలో అక్షర్ పటేల్..

ఊహించలేదంటూ భావోద్వేగ వ్యాఖ్యలు

ఊహించని మైలురాయిగా అభివర్ణించిన అక్షర్

ఈ ఘనత అందరిదంటూ వ్యాఖ్యలు

ఇటీవలే టీ20లో 100 వికెట్లు పూర్తి

2021 నుంచి వరుస అవకాశాలు వచ్చినట్లు వెల్లడి

గత 2 టీ20 ప్రపంచకప్‌ల్లోనూ ఆడటం మరపురాని జ్ఞాపకాలన్న అక్షర్

భారత్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కెరీర్‌లో మరో అరుదైన ఘట్టం చేరువైంది. ఇంగ్లండ్‌తో జరిగే నాలుగో టీ20లో బరిలోకి దిగితే అతను భారత్ తరపున 100వ టీ20 మ్యాచ్ ఆడిన ఆటగాడిగా నిలుస్తాడు. ఈ సందర్భంగా తన క్రికెట్ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ అక్షర్ భావోద్వేగానికి గురయ్యాడు.

టీ20ల్లో అరంగేట్రం చేసినప్పుడు 100 మ్యాచ్‌లు ఆడతానని అసలు ఊహించలేదని అక్షర్ చెప్పాడు. ఇంగ్లండ్ పర్యటన తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నాడు. ఇదే సిరీస్‌లో రెండో టీ20లో 100 వికెట్ల మైలురాయిని అందుకున్నానని, ఇప్పుడు 100వ మ్యాచ్ ఆడబోతుండటం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోందని బీసీసీఐ విడుదల చేసిన వీడియోలో వెల్లడించాడు. ఈ ఘనత తన ఒక్కడిదే కాదని అక్షర్ స్పష్టం చేశాడు. తన ప్రయాణంలో సహచర ఆటగాళ్లు, కోచ్‌లు, కుటుంబ సభ్యులందరి పాత్ర ఉందని చెప్పాడు. ఒక ఆటగాడికి భారత్ తరపున ఒక్క మ్యాచ్ ఆడటమే గొప్ప విషయమని, అలాంటిది 100 మ్యాచ్‌లు ఆడే అవకాశం రావడం ప్రతి క్రికెటర్‌కు కల నిజమవడమేనని పేర్కొన్నాడు. 2015లో టీ20ల్లో అరంగేట్రం చేసిన అక్షర్‌కు తొలి ఐదారేళ్లలో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఆ సమయంలో కేవలం 15-16 మ్యాచ్‌లే ఆడానని గుర్తు చేసుకున్నాడు. 2021 నుంచి జట్టులో వరుస అవకాశాలు దక్కాయని, గత రెండు టీ20 ప్రపంచకప్‌ల్లోనూ ఆడటం తన కెరీర్‌లో మరపురాని జ్ఞాపకాలుగా నిలిచాయని తెలిపాడు.

వ్యక్తిగత మైలురాళ్ల కంటే ఆటలో రోజూ మెరుగుపడటానికే తాను ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని అక్షర్ అన్నాడు. ఎన్నో తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకున్నానని, అనుభవంతో ఒత్తిడిని ఎదుర్కోవడం కూడా సులభమైందని చెప్పాడు. కెరీర్ ప్రారంభ దశ నాటి అక్షర్‌కు సలహా ఇవ్వాల్సి వస్తే.. తప్పుల నుంచి ఎంత త్వరగా నేర్చుకుంటే అంత మంచిదని చెబుతానని పేర్కొన్నాడు.

# ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్ మనవడు హిమాన్షు

వ్యాయామం చేస్తుండగా గాయపడ్డ హిమాన్షు

గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స

ఆసుపత్రిలో హిమాన్షును పరామర్శించిన కేసీఆర్



హైదరాబాద్, సింధూరదర్శిని: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మనవడు, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనయుడు కల్వకుంట్ల హిమాన్షు రావు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఇటీవల హిమాన్షు వ్యాయామం చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడటంతో ఆయన ముక్కుకు స్వల్ప గాయమైంది. దాంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే హరీశ్ రావు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ఆసుపత్రికి చేరుకుని హిమాన్షును పరామర్శించి, వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం హిమాన్షు తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

# సినిమా న్యూస్



గర్విత సాధ్వాని ఒక్కసారి చూసి చూడండి గర్విత సాధ్వాని తన నటనా నైపుణ్యాలతో మరియు ఇన్‌స్టాగ్రామ్‌లో తన అందమైన ఫ్యాషన్ సెన్స్‌తో క్రమంగా హృదయాలను గెలుచుకుంటుంది.

## అఖిల్ 'లెనిన్'.. శ్రీలీల స్థానంలో భాగ్యశ్రీ రావడానికి అసలు కారణం చెప్పిన నిర్మాత నాగవంశీ

అఖిల్ 'లెనిన్' నుంచి శ్రీలీలను తప్పించడంపై వీడిన సస్పెన్స్ – డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్లే మార్చామన్న నిర్మాత నాగవంశీ

శ్రీలీల స్థానంలో వచ్చిన భాగ్యశ్రీ నటనకు ప్రశంసల వెల్లువ – భాగ్యశ్రీ కెరీర్‌కు కీలకంగా మారిన 'లెనిన్' చిత్రం

రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న సినిమా



అక్కినేని అఖిల్ హీరోగా నటించిన 'లెనిన్' చిత్రం విడుదలకు సిద్ధమైంది. రేపు (జులై 10న) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, ఈ ప్రాజెక్ట్ మొదలైనప్పుడు హీరోయిన్‌గా శ్రీలీలను ప్రకటించి, ఆ తర్వాత ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకోవడంపై అనేక ఊహాగానాలు చెలరేగాయి. ఈ పుకార్లకు చెక్ పెడుతూ, హీరోయిన్ మార్పు వెనుక అసలు కారణాన్ని నిర్మాత నాగవంశీ తాజాగా వెల్లడించారు. ఓ ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ.. శ్రీలీలను తప్పించడం వెనుక ఎలాంటి వివాదాలు లేవని, కేవలం డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్లే ఈ మార్పు జరిగిందని స్పష్టం చేశారు. "కథకు సంబంధించిన క్రియేటివ్ చర్చల వల్ల మా వైపు నుంచే కొంత ఆలస్యం జరిగింది. మేము షూటింగ్ ప్లాన్ చేసుకునే సమయానికి శ్రీలీల ఇచ్చిన డేట్స్ అందుబాటులో లేవు. ఆ తర్వాత ఆమెకు కార్తీక్ ఆర్యన్ సినిమా, 'పరాశక్తి' వంటి పెద్ద ప్రాజెక్టులు వచ్చాయి. మళ్లీ మేము షూటింగ్‌కు సిద్ధమయ్యేసరికి, ఆమె ఆ సినిమాలతో బిజీగా ఉండటంతో డేట్స్ క్లాష్ అయ్యాయి. ఆమెను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక, ఇరు పక్షాల అంగీకారంతోనే హీరోయిన్‌ను మార్చాల్సి వచ్చింది. ఇందులో శ్రీలీల పొరపాటు ఏమీ లేదు" అని నాగవంశీ వివరించారు. హీరోయిన్ మార్పుతో కొంత భాగం రీషూట్ చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. అయితే, సినిమా ఫైనల్ కాపీ చూశాక, ఈ పాత్ర కోసమే భాగ్యశ్రీ పుట్టిందా అన్నంత అద్భుతంగా నటించిందని నాగవంశీ ప్రశంసించారు. ఇదే విషయంపై అక్కినేని నాగార్జున సైతం స్పందిస్తూ.. "భాగ్యశ్రీ నటన అమోఘం. ఆమె కోసం ఎన్ని యుద్ధాలైనా చేయొచ్చు అనిపించింది" అని కొనియాడారు. 'మిస్టర్ బచ్చన్' చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన భాగ్యశ్రీ బోర్సే, గ్లామర్‌తో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. అయితే, ఆమెకు ఇప్పటివరకు సరైన కమర్షియల్ హిట్ పడలేదు. ఈ నేపథ్యంలో 'లెనిన్' విజయం అఖిల్‌తో పాటు భాగ్యశ్రీ కెరీర్‌కు కూడా ఎంతో కీలకంగా మారింది. ప్రస్తుతం సినిమాపై ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ నడుస్తుండటంతో, ఈ చిత్రంతో ఇద్దరూ భారీ విజయాన్ని అందుకుంటారని అక్కినేని అభిమానులు ఆశిస్తున్నారు.

## రజనీ లాస్ట్ మూవీ అదేనా? లేక సర్ప్రైజ్ చేస్తారా?



ఇండియన్ ఫిల్మ్ హిస్టరీలో తనకంటూ స్పెషల్ చాప్టర్ రాసుకున్న సూపర్ స్టార్ రజనీకాంత్ కెరీర్ లాస్ట్ స్టేజ్ కు చేరుకుందా? అంటే ప్రస్తుతం కోలీవుడ్ లో వినిపిస్తున్న చర్చలు చూస్తే అవుననే వినిపిస్తోంది. ఒకవైపు జైలర్ 2 రిలీజ్ కు రెడీ చేయగా.. ఇప్పుడు ధర్మన్ మూవీతో బిజీగా ఉన్నారు. అయితే అదే ఆయన చివరి సినిమా కావచ్చున్న ప్రచారం ఫ్యాన్స్ లో ఆసక్తితో పాటు ఆందోళనను కూడా కలిగిస్తోంది. సాధారణ బస్ కండక్టర్ గా లైఫ్ స్టార్ట్ చేసిన రజనీ.. ఎలాంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేకుండా హార్డ్ వర్క్ తో భారతీయ సినీ పరిశ్రమలో సూపర్ స్టార్ గా ఎదిగారు. 50 ఏళ్లుగా ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న ఆయన ప్రస్తుతం 74 ఏళ్ల వయసులోనూ అదే జోష్ తో సినిమాలు చేస్తున్నారు. ఇప్పటికీ ఆయన కాల్షీట్ల కోసం ప్రముఖ నిర్మాణ సంస్థలు పోటీ పడుతుండటం ఆయన క్రేజ్ కు బెస్ట్ ఎగ్జాంపుల్. అయితే వయసు పెరుగుతున్న నేపథ్యంలో ఇక సినిమాలకు గుడ్ బై చెప్పాలనే ఆలోచనలో రజనీకాంత్ ఉన్నారని తమిళ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కొంతకాలం తర్వాత పూర్తిగా రెస్ట్ తీసుకోవాలని ఆయన భావిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై రజనీకాంత్ నుంచి కానీ, ఆయన టీమ్ నుంచి కానీ ఇప్పటివరకు ఎలాంటి అఫిషియల్ అనౌన్స్మెంట్ రాలేదు. ప్రస్తుతం రజనీకాంత్.. జైలర్ 2 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఆ చిత్రానికి నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. తొలి భాగం భారీ విజయాన్ని అందుకోవడంతో సీక్వెల్ పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ చిత్రాన్ని ఆగస్టులో విడుదల చేయాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, రజనీకాంత్ 173వ చిత్రానికి ధర్మన్ అనే టైటిల్ ను రీసెంట్ గా ప్రకటించారు. కమల్ హాసన్ కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ ఆ చిత్రాన్ని నిర్మిస్తోంది. అశ్వత్ మరిముత్తు దర్శకత్వం వహించనున్నారు. విడుదల చేసిన టైటిల్ పోస్టర్ లో ఆపరేషన్ థియేటర్ లో సర్జికల్ బ్లేడ్ చేతిలో పట్టుకుని రజనీకాంత్ కనిపించడం విశేషం. దీంతో సినిమాలో ఆయన డాక్టర్ పాత్రలో నటించనున్నారనే ప్రచారం మరింత బలపడింది. అయితే ధర్మన్ నిజంగానే రజనీకాంత్ చివరి సినిమా అవుతుందా? లేక గతంలోలాగే రిటైర్మెంట్ వార్తలకు చెక్ పెట్టి మరోసారి కొత్త ప్రాజెక్టుతో అభిమానులను ఆశ్చర్యపరుస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గతంలో కూడా పలుమార్లు ఆయన రిటైర్మెంట్ పై ప్రచారం జరిగినప్పటికీ, ప్రతిసారి కొత్త సినిమాతో అభిమానులను సర్ప్రైజ్ చేశారు. ఈసారి కూడా అదే జరుగుతుందా? లేక నిజంగానే సూపర్ స్టార్ తన జర్నీకి ముగింపు పలుకుతారా? అన్న ప్రశ్నకు సమాధానం రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## భర్త 'హాట్' ఫోటోలను షేర్ చేసిన నటి.. నెటిజనుల ఫన్నీ ప్రశ్నలు!

బాలీవుడ్ స్టార్ కపుల్స్ అనగానే మనకు ముందుగా గుర్తొచ్చే జంటలలో కరీనా కపూర్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్ ఒకరు. వీరిద్దరూ వెండితెరపైనే కాకుండా నిజ జీవితంలోనూ ఎంతో అన్యోన్యంగా ఉంటూ అభిమానులను అలరిస్తుంటారు. తాజాగా ఈ బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్, తన భర్త సైఫ్ అలీ ఖాన్‌కు సంబంధించిన కొన్ని ఇంట్రెస్టింగ్ ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేయగా మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచారు. కరీనా కపూర్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తన భర్త సైఫ్ అలీ ఖాన్‌కు సంబంధించిన కొన్ని ఆకర్షణీయమైన ఫోటోలను పోస్ట్ చేశారు.

ఎండ కాస్త ఎక్కువగా ఉన్న ఒక అందమైన బీచ్‌లో సైఫ్ రిలాక్స్ అవుతూ, విహారయాత్రను ఎంజాయ్ చేస్తున్నట్లు ఈ ఫోటోలలో కనిపిస్తున్నారు. ఈ ఫోటోలను షేర్ చేస్తూ కరీనా తన భర్తను ఉద్దేశించి –హాట్ హస్బెండ్– అంటూ ప్రేమగా పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు ప్రత్యక్షమైన కొద్దిసేపటికే విపరీతంగా వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలలో సైఫ్ అలీ ఖాన్ ఒంటరిగా కనిపించడంతో నెటిజన్లు – అభిమానులు కామెంట్ల సెక్షన్‌లో ఫన్నీగా ప్రశ్నల వర్షం కురిపించడం మొదలుపెట్టారు. ముఖ్యంగా కరీనా–సైఫ్ ల ముద్దుల కొడుకులైన తైమూర్, జెహ్ ఎక్కడంటూ సోషల్ మీడియా వేదికగా క్యూరియాసిటీతో అడుగుతున్నారు. మరి తైమూర్, జెహ్ ఎక్కడ ఉన్నారు? అని పలువురు నెటిజన్లు సరదాగా కామెంట్లు పెడుతున్నారు.

మరోవైపు యాభై ఏళ్లు దాటినా సైఫ్ అలీ ఖాన్ మెయింటైన్ చేస్తున్న బాడీ ఫిట్‌నెస్.. స్టైలిష్ లుక్‌పై ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వయసు కేవలం అంకె మాత్రమేనని సైఫ్ నిరూపిస్తున్నారని నెటిజన్లు కొనియాడుతున్నారు. ఈ ఫోటోలను బట్టి పటౌడీ కుటుంబం ప్రస్తుతం తమ బిజీ షెడ్యూల్స్ నుంచి కాస్త విరామం తీసుకొని.. ఏదో ఒక ప్రైవేట్ లొకేషన్‌లో ఫ్యామిలీ వెకేషన్‌ను ఎంజాయ్ చేస్తున్నట్లు క్లియర్‌గా అర్థమవుతోంది. పెళ్లయి ఇన్నేళ్లయినా.. ఇద్దరు పిల్లలు ఉన్నా కరీనా–సైఫ్‌ల మధ్య ఉన్న బాండింగ్, రొమాన్స్, కెమిస్ట్రీని చూసి అభిమానులు మురిసిపోతున్నారు. వీరిద్దరిని పర్ఫెక్ట్ –కపుల్ గోల్స్– అంటూ నెటిజన్లు ట్యాగ్ చేస్తున్నారు. కరీనా చేసిన ఈ సింపుల్ అండ్ రొమాంటిక్ పోస్ట్ ఈ బాలీవుడ్ రాయల్ కపుల్‌ను సోషల్ మీడియా వేదికపై మరోసారి ట్రెండింగ్‌లోకి తీసుకువచ్చింది.





Printed by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Published by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Owned by:KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Printed at:SINDHURA DARSINI PUBLICATION, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Editor: KALICHETI VENKAIAH, KADIVEDU VILLAGE AND POST, CHILLAKURU MANDAL, TIRUPATI Dist, A.P-524410. Email:SINDHURADARSINI.2023@Gmail.com, Cell:7569677170,RNI/APTEL/2023/87662